GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 6 | సంచిక : 225 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం : మార్చి 30-2024 | పేజీలు : 3

ఖాతాదారుల అనుమతి లేకుండానే సొమ్ము మాయం

- బీమా పథకాల పేరిట బ్యాంకుల మాయాజాలం

- పలు చోట్ల అక్రమాలు-అవకతవకలు

టీ మీడియా, మార్చి 29,న్యూఢిల్లీ: నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రారంభించిన బీమా పథకాల పేరిట మీ బ్యాంక్ ఖాతాల నుండి మీ అనుమతి లేకుండానే సొమ్ము మాయం అవుతోందా? దేశంలోని అనేక మంది బ్యాంక్ ఖాతాదారుల నుండి ఇప్పుడు ఇదే రకమైన ఫిర్యాదులు వస్తున్నాయి. మోడీ ప్రభుత్వ బీమా పథకాల పేరు చెప్పి తమ అనుమతి పొందకుండానే ఖాతాల నుండి సొమ్మును తీసేసుకుంటున్నారని వారు మండిపడుతున్నారు. దీంతో కొన్ని బ్యాంకులు వినియోగదారుల అనుమతి పొందిన తర్వాతే వారి ఖాతాల నుండి సొమ్మును డెబిట్ చేస్తున్నాయి.నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై), ప్రమాద బీమా పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్‌బీవై) పథకాలను ప్రవేశపెట్టింది. అయితే బ్యాంకులు తమ ఖాతాదారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ పథకాలకు వారి పేర్లను నమోదు చేశాయి. అప్పటి నుండి ప్రీమియం కోసం ఏటా కొంత మొత్తాన్ని వారి ఖాతాల నుండి తీసుకుంటున్నాయి. అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) పేరిట కేంద్రం తీసుకొచ్చిన మరో బీమా పథకంలోనూ ఇవే సమస్యలు ఎదురయ్యాయి. పేదలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రధాని మోడీ 2015 మేలో ఈ సంక్షేమ పథకాలను ప్రారంభించారు. పీఎంజేజేబీవై పథకానికి ఏటా రూ.436, పీఎంఎస్‌బీవైకి ఏటా రూ.20 ప్రీమియం వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం వినియోగదారుల బ్యాంక్ ఖాతాల నుండి దానంతట అదే డెబిట్ అవుతోంది.పీఎంజేజేబీవై పథకంలో పాలసీదారులు ఏ కారణం చేతనైనా చనిపోతే అతని నామినీకి రెండు లక్షల రూపాయలు అందజేస్తారు. పీఎంఎస్‌బీవై కింద పాలసీదారుడు ప్రమాదంలో చనిపోతే రెండు లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడితే లక్ష రూపాయలు ఇస్తారు. ఏపీవై పథకం కింద 60 సంవత్సరాలు దాటిన పాలసీదారుకు నెలవారీగా ఐదు వేల రూపాయల పెన్షన్ అందిస్తారు.

అయితే పాలసీదారులు లేదా ఖాతాదారుల అంగీకారం లేకుండానే బ్యాంక్ సిబ్బంది ఆయా బీమా పథకాలను క్రియాశీలకం చేసేందుకు బోగస్ నామినీల పేర్లను చేరుస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ ఒత్తిడిని తట్టుకునేందుకే బ్యాంకులు ఇలాంటి తప్పుడు పద్ధతులు అనుసరిస్తున్నాయని తెలుస్తోంది.

'బీమా పథకాలలో తమ పేర్లు చేర్చినట్లు, ఖాతాల నుండి ప్రీమియం సొమ్ము డెబిట్ అవుతున్నట్లు చాలా మంది బ్యాంక్ ఖాతాదారులకు తెలియడం లేదు. దీనివల్ల పాలసీదారుడు చనిపోతే వారి కుటుంబసభ్యులు ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం లేకుండా పోతోంది' అని ఆర్టికల్-14.కామ్ తెలిపింది. ఈ తరహా అక్రమాలు సంస్థాగతమై పోయాయి. ప్రాంతీయ, జోనల్, కేంద్ర కార్యాలయాలలో ఇవి సర్వసాధారణమయ్యాయి. అంతేకాదు%శా%అవకతవకలకు పాల్పడాలంటూ అవి బ్రాంచ్ కార్యాలయాలకు హితబోధ కూడా చేస్తున్నాయి. ఖాతాదారులను ఒకేసారి పెద్ద సంఖ్యలో బీమా పథకాల్లో చేర్చడానికి బ్యాంకులు అడ్డదారులు తొక్కుతున్నాయి. ఇందుకోసం 'బల్క్ యాక్టివేషన్' అనే విధానాన్ని అమలు చేస్తున్నాయి. దీనికింద బ్యాంకులు ఒకేసారి వినియోగదారుల వివరాలను బీమా యాక్టివేషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. వాటిని ఆమోదించవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకులు ఇలాంటి అక్రమ పద్ధతులను అనుసరిస్తున్నాయి. దేశంలోని అతి పెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బీఐ, రెండో అతి పెద్ద బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా లక్ష్యాలను చేరుకోవడానికి బల్క్ యాక్టివేషన్ విధానాన్ని అమలు చేస్తున్నాయి.

ఐదు హామీలను ప్రకటించిన కాంగ్రెస్

-ఆర్థిక భద్రత, సుస్థిరమైన భవిష్యత్తు, ఆత్మగౌరవం

టీ మీడియా, మార్చి 29, న్యూఢిల్లీ : 'నారీ న్యాయ్'లో భాగంగా మహిళలకు ఐదు హామీలను కాంగ్రెస్ శుక్రవారం ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే .. ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం మహిళలకు కేటాయిస్తామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. శక్తివంతమైన మహిళలు భారత భవితవ్యాన్ని మారుస్తారని ఉద్ఘాటించారు. ఇప్పటికీ ముగ్గురిలో కేవలం ఒక్క మహిళ మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని, పది ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక్క మహిళ మాత్రమే ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు.భారత్‌లో మహిళా జనాభా 50 శాతం కాదా, సెకండరీ, ఉన్నత విద్యల్లో మహిళల వాటా 50 శాతం లేదా.. మరి వ్యవస్థలో వారి భాగస్వామ్యం ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. మహిళలు ' సగం జనాభా అయినా పూర్తి హక్కులు' ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటోందని అన్నారు. దేశాన్ని నడిపించే ప్రభుత్వంలో మహిళలకు సమాన సహకారం ఉన్నప్పుడే మహిళల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలమని తమ పార్టీ విశ్వసిస్తోందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో హిందీలో ట్వీట్ చేశారు. అందుకే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు సగం వాటా కేటాయిస్తామని అన్నారు. పార్లమెంటు, అసెంబ్లీల్లోనూ మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేస్తామని ప్రకటించారు. ఆర్థిక భద్రత, సుస్థిరమైన భవిష్యత్తు, ఆత్మగౌరవం కలిగిన మహిళలు వ్యవస్థను బలోపేతం చేస్తారని అన్నారు. 50 శాతం ప్రభుత్వ పదవుల్లో మహిళలు ఉంటే దేశంలోని ప్రతి మహిళకు బలాన్ని ఇస్తుందని, శక్తివంతమైన మహిళలు భారతదేశ భవితవ్యాన్ని మారుస్తారని అన్నారు.నారీ న్యాయ్ ' లో భాగంగా మహిళలకు ఐదు హామీలను ప్రకటించారు.భారతదేశంలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ప్రత్యక్ష నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసింది.పార్టీ అధికారంలోకి వస్తే.. కేంద్ర ప్రభుత్వ పదవులకు వచ్చే కొత్త రిక్రూట్‌మెంట్‌లలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేస్తామని ప్రకటించారు.ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చింది.మహిళలకు చట్టంపై అవగాహన కల్పించేందుకు, హక్కుల అమలులో సహాయం అందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీలోనూ అధికార మైత్రిని నియమిస్తామని హామీ ఇచ్చింది.'సావిత్రిభాయి పూలే హాస్టల్స్'ను ఏర్పాటు చేస్తామని, దీని కింద దేశంలోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల సంఖ్యను కేంద్ర ప్రభుత్వ రెట్టింపు చేస్తుందని, ప్రతిజిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేకే.

-కాంగ్రెస్ లో చేరికపై చర్చ

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు సమావేశం ముగిసింది. కాంగ్రెస్‌లో చేరుతానని అధికారికంగా ప్రకటించిన కేకే శుక్రవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. కాసేపటి క్రితం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ లో చేరికపై వీరిద్దరూ చర్చించారు.చర్చల అనంతరం రేవంత్ నివాసం నుంచి కేకే వెళ్లిపోయారు. కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

హస్తం గూటికి మాజీలు అల్లోల, అరవింద్ రెడ్డి

శనివారం పార్టీలో చేరే అవకాశం

టీ మీడియా, మార్చి 29,ఆదిలాబాద్ బ్యూరో : లోక్ సభ ఎన్నికలవేళ వరుస వలసలతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఇటీవలే ఆ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, జి విట్టల్ రెడ్డి కాంగ్రెస్లో చేరిపోగా తాజాగా గులాబీ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఇంద్రకరణ్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ఇంటికి వెళ్లి పార్టీలో చేరెందుకు సంసిద్ధత వ్యక్తం చేయగా, కే కేశవరావు ఇంటికి కూడా వెళ్లి చర్చలు జరిపారు.నిర్మల్ లో కాంగ్రెస్ నేతలు మాత్రం ఇంద్రకరణ్ రెడ్డి ని పార్టీలో చేర్చుకోవద్దని ఆందోళనలు చేపట్టారు. ఎన్నికలవేళ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఇంద్రకరణ్ రెడ్డి ని పార్టీలో చేర్చుకునేందుకు తెలంగాణ ఇన్చార్జి దీపాదాస్ మున్షి శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇంద్రకరణ్ రెడ్డి కే కేశవరావు తో కలిసి శనివారం పార్టీలో చేరే అవకాశం ఉందని, ఆయనతోపాటు మంచిర్యాల జిల్లా బి ఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి కూడా తన అనుచరులతో కలిసి కాంగ్రెస్లో చేరనున్నారు. వీరిద్దరూ టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కాగా చేరిక విషయమై ఇంద్రకరణ్ రెడ్డి ని ఆంధ్రప్రభ సంప్రదించగా కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటానని, అంతా కాలమే నిర్ణయిస్తుందని దాటవేశారు.

కడియం వచ్చారు.. జర జాగ్రత్త..

-కాంగ్రెస్ కు బీఆర్ఎస్ నేతలు హితవు

-ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్

టీ మీడియా, మార్చి 29,వరంగల్ :కడియం శ్రీహరి పార్టీ మార్పు పై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పెద్ద సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. హన్మకొండ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నేతలు జాగ్రత్తగా ఉండాలని హితువు పలికారు. టీడీపీలో పని చేసిన సమయంలో చంద్రబాబును బ్లాక్ మెయిన్ చేసి పదవులు తీసుకున్న చరిత్ర కడియం శ్రీహరి ది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నిస్వార్థంతో బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకుంటే.. బీఆర్ఎస్ లో అదే విధానాలు అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ లో ఉన్న విజయరామారావు, దొమ్మాటి సాంబయ్య, ఎంపీ దయాకర్, అరూరి రమేష్, రాజయ్యలను బయటకు వెళ్ళేలా చేశారు కడియం శ్రీహరి అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేసి పార్టీకి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి నిజాయితీపరుడు అయితే తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కడియం సీనియార్టీని గౌరవించి డిప్యూటీ సీఎం చేస్తే ఇంతటి దిగజారుడుకు పనికి చేస్తావా? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీతో పార్టీలు మాట్లాడుతున్న మోసం చేసిన కడియం శ్రీహరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్యాకేజీ మాట్లాడుతున్న కాంగ్రెస్ నుంచి పోటీలో నిలబడాలని కోరారు.

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్ బ్యూరో : బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు రాజ్యసభ ఎంపీ కే కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ వీడీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ కె.కేశరావు మీడియాతో మాట్లాడుతూ.. తాను 55 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కాంగ్రెస్ నుంచి నాలుగు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నానని పేర్కొన్నారు.తనను సీడబ్ల్యూసీ సభ్యుడిగా చేసింది కాంగ్రెస్సేనని అన్నారు. మొదటగా 1998లో తెలంగాణ కోసం 40 మంది ఎమ్మెల్యేలతో సోనియాగాంధీ కి తెలంగాణ కోసం లెటర్ ఇచ్చామన్నారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఎంపీలుగా ఎంతగానో పోరాడారని, తెలంగాణ ఉద్యమం ప్రజల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లో చేరాలనే ప్రతిపాదన వచ్చిందని కె.కేశవరావు అన్నారు. 55 ఏళ్ల తర్వాత బీఆర్ఎస్‌లో చేరానని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందాలంటే ఎక్కువ మంది ఎంపీలు అవసరమన్నారు. కొన్ని కారణాల వల్ల ఆ రోజు బీఆర్ఎస్‌కు వెళ్లినట్లు

ఇండియా కూటమిలో చేరమన్నావినలేదు

-సీడబ్ల్యూసీ సభ్యుడిగా చేసింది కాంగ్రెస్ - రాజ్యసభ ఎంపీ కే కేశవరావు

తెలిపారు.అయితే.. మీరుపార్టీని విడిచిపోవద్దు అన్నారని, తీర్థయాత్ర ముగిసింది అనుకుంటున్నానని, ఇప్పుడు నా సొంత పార్టీకి వస్తున్నానన్నారు. ఈ పార్టీలోనే నా తుది శ్వాస వరకు ఉంటానని, బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ లో విలీనం చేస్తాను అని కేసీఆర్ నా ముందే సోనియాగాంధీ కి చెప్పారని, కానీ ఆయన విలీనం చేయలేదన్నారు. నేను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు 64 సార్లు రాజ్యసభ సమావేశాలకు వెళ్ళానని, బీఆర్ఎస్ నుంచి 16 సార్లు మాత్రమే వెళ్ళానని, కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమిలోకి వెళ్లాలని కేసీఆర్‌కు చెప్పానని, కానీ కేసీఆర్ మాత్రం తన మాట వినలేదన్నారు. తన కుమార్తె విజయ లక్ష్మి కాంగ్రెస్‌లో జాయిన్ అవుతుందని, నేను ఢిల్లీ నాయకులతో చర్చించిన తర్వాత జాయినింగ్ డేట్ చెప్తానన్నారు. తనకు పార్టీ మారడంపై విప్ ఇస్తే అందుకు సమాధానం చెబుతానని అంటూ తనకు కేసీఆర్ రాజ్యసభ మాత్రమే ఇచ్చారన్నారు. మొదటిసారి రాజ్యసభ ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వేసిన రెండవ ప్రాధాన్యత వోటు తోనే గెలిచానని ఆయన అన్నారు

చెత్త సేకరణకు గాడిదలు కావాలి.. టెండర్‌కు రండి ..

టీ మీడియా, మార్చి 29,జోధ్‌పూర్ : చెత్త సేకరణకు గాడిదలు కావాలి.. టెండర్లకు రండి "అని జోధపూర్ కార్పొరేషన్ పిలుపునిచ్చింది. సహజంగా చెత్త వ్యాన్లు వచ్చి చెత్తను సేకరిస్తుంటాయి. కానీ జోధ్‌పూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం చెత్తను సేకరించడానికి చెత్త బండ్లకు బదులు కాలువ కార్పొరేషన్లు గాడిదలను వాడుతున్నాయి. ఎందుకంటే ఆ ప్రాంతాల్లోకి వాహనాలు వెళ్లవు. జోధ్‌పూర్‌లోని అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా బ్రహ్మపురి, ఖగల్ వంటి ప్రాంతాల్లో, కార్పొరేషన్ చెత్త వాహనాలు వెళ్లవు. నేటికీ అలాంటి ప్రాంతాల్లో చెత్తను సేకరించడానికి గాడిదలను ఉపయోగిస్తున్నారు. దీని కోసం సాధారణ టెండర్‌ను పిలిచారు. ప్రతి సంవత్సరం గాడిదల కోసం కార్పొరేషన్ రూ.60 లక్షల విలువైన టెండర్‌ను వేస్తుంది. ఇక్కడి ఎమ్మెల్యే కూడా గాడిదలను పెంచడానికి కసరత్తు ప్రారంభించారు. నగరంలో గాడిదల సంఖ్యను పెంచాలని జోధ్‌పూర్ ఎమ్మెల్యే మున్సిపల్ కార్పొరేషన్‌ను డిమాండ్ చేశారు. జోధ్‌పూర్‌లోని చాలా వార్డులలో ఇప్పటికీ గాడిదలను పరిసరాలను శుభ్రం చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఈ ప్రదేశాల్లో చెత్తను గాడిదలపై డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ప్రస్తుతం జోధ్‌పూర్‌లో 65 గాడిదలు క్లీనింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రదేశాల్లో దాదాపు 200 గాడిదల అవసరం ఉంది. ప్రస్తుతం ఇక్కడ రూ.65 లక్షల టెండర్ కింద 65 గాడిదలను అమర్చారు. అంటే ఒక్క గాడిదపై లక్ష ఖర్చు చేశారన్నమాట.!

నిరుపేద ఇల్లుకు విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇప్పించిన

- సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్

టీ మీడియా, మార్చి 29, గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ రెండవ డివిజన్ పికె.రామయ్య కాలనికి చెందిన సంజయ్ జగత్ కు భార్య,నలుగురు చిన్న పిల్లలు కలిగి ఉన్న సభాని జగత్,భర్త మతిస్థిమితం కోల్పోయి మూడు నెలల క్రితం ఇంటి నుండి వెళ్ళిపోయిన రోజు నుండి భర్త జాడ తెలియక ఏరోజు కైనా తిరిగి వస్తారని భార్య నలుగురు పిల్లలు ప్రతిరోజు ఎదురు చూస్తు కన్నీటి పర్యంతమైతో ఉన్న భార్య పిల్లలు తిండి లేక పస్తులుంటున్నరనే విషయం తెలుసుకొని నెల రోజుల క్రితం సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యుల సహకారంతో నెల రోజులకు సరిపడు బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందజేసి సభాని జగత్ కు,పిల్లల కు దైర్యాన్ని నింపిన విషయం తెలిసిందే,వారం రోజుల క్రితం సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ సంజయ్ జగత్ కుటుంబాన్ని సందర్శించి. వారి స్థితిగతులు తెలుసుకొన్న మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ... సంజయ్ జగత్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ పికె.రామయ్య కాలని లో చిన్న రూమ్ లో ఉండే వాడని సంజయ్ జగత్ మతిస్థిమితం కోల్పోయి వెళ్లిపోవడం తో బార్య నలుగురు చిన్న పిల్లల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని పది సంవత్సరాల నుండి ఇంటికి కరెంట్ లేక,దీపం వెలుతురులో జీవనం సాగిస్తున్నారాని భర్త ఇంటి నుండి వెళ్ళిపోయిన రోజు నుండి నలుగురు చిన్న పిల్లలతో కలిసి చిన్న రూం లో దీపం వెలుతురులో జీవనం సాగిస్తున్నా బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నారని వీరి దయనీయమైన పరిస్తితులను చూడగానే మనసు కలచివేసిందని వీరికి విద్యుత్తు మీటర్ కనెక్షన్ ఇప్పించి వీరి ముఖంలో ఆనందం చూడాలని ఆలోచన చేసి వెంటనే విద్యుత్ శాఖలో పని చేస్తున్న పీకే.రామయ్య కాలనీ సబ్ స్టేషన్ ఆపరేటర్ మహమ్మద్ షబీర్ హుసేన్ కు ఫోన్ ద్వారా సభాని జగత్ పరిస్థితిని తెలిపిన వెంటనే స్పందించి మీటర్ కనెక్షన్ కోసం తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని షబిర్ హుసేన్ ముందుకు వచ్చారని మల్లేష్ తెలిపారు.మరొక దాత సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు నేను చేసే ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న చింతల భాస్కరరావు కూడా తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని చింతల భాస్కరరావు ముందుకు వచ్చారని ఈ దాతల సహకారంతో శుక్రవారం మీటర్ కనెక్షన్ ఇప్పించి చీకటి లో ఉంటున్న సభాని జగత్ కుటుంబాని వెలుగును నింపిమని మడిపెల్లి మల్లేష్ తెలిపారు విద్యుత్ మీటర్ కోసం సహాయం కోరగా వెంటనే స్పందించిన దాతలు సేవ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కరరావు, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మహమ్మద్ షబీర్ హుసేన్,కు బాధిత కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌర దిప్,మోహన్ సత్నాని, దానంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మన్న చర్చ్ గుడ్ ఫ్రైడే కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

- నూతన దంపతులను ఆశీర్వదించిన గడ్డం వంశీకృష్ణ

టీ మీడియా, మార్చి 29, రామకృష్ణాపూర్ : క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ విద్యానగర్ లోని మన్నా చర్చ్ లోగుడ్ ఫ్రే డే సందర్భంగా శుక్రవారం చర్చ్ పెద్దల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ పాల్గొని చర్చ్ ఫాస్టర్లతో యేసు ఆశీర్వాదములు పొంది ప్రార్థనలో పాల్గొనడం జరిగింది. అనంతరం వంశీకృష్ణను శాలువాతో సన్మానించారు. అలాగే బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్ ద్వితీయ పుత్రుడు ఇటీవల వివాహం చేసుకోవడం జరిగింది. ఆ నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది.తదుపరి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్ మాతృమూర్తి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి మనో ధైర్యంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,రాష్ట్ర కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి,ఒడ్నాల శ్రీనివాస్,పుర వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్,తేజవత్ రాంబాబు, ఎల్లయ్య,మెట్ట సుధాకర్, రామకృష్ణా, పలిగిరి కనకరాజు,గోపతి బానేష్, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, సత్యపాల్, మహిళ నాయకురాళ్ళు శారద, దీప,కమల, చర్చి పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టీ మీడియా, మార్చి 29, మహానంది: మహానంది మండలంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మహానంది గ్రామంలోని మండల టిడిపి కార్యాలయంలో అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన, తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని, రాబోయే ఎన్నికల్లో 2024 భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, జనార్దన్ రెడ్డి, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, పాణ్యం ప్రసాద్, శ్రీనివాసులు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు

మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన

మున్నూరు కాపు సంఘం నాయకులు

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైన రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ను శుక్రవారం మున్నూరు కాపు సంఘం మహాసభ నాయ కులు ఘనంగా సన్మానిం చారు.ఈ మేరకు ఈరోజు హైదరా బాద్ లోని ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమి తులైన శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మున్నూ రు,కాపు సంఘం మహాసభ అధ్యక్షులు గడ్డి రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ కన్వీనర్ ఇనుముల సతీష్, భూపాల పల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు తుల్సేగారి తిరుపతి, పటేల్ తది తరులు పాల్గొన్నారు

అన్నదాత బాగుంటేనే ఆ రాష్ట్రం సుభిక్షితం

-టీడీపీ అధినేత చంద్రబాబు

టీ మీడియా, మార్చి 29, కావలి: ప్రతీ ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. శు క్రవారం కావలిలో నిర్వహించిన ప్రజాగళం సభలో మాట్లాడారు. ముఖ్యంగా "అన్నదాత రైతు ఎక్కడ బాగుంటే ఆ రాష్ట్రం సుబిక్షంగా ఉంటుంది. రైతు బాధ పడితే.. ఆ రాష్ట్రం బాగుపడదు. టెక్నాలజీని ఉపయోగించి.. వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తాం. సబ్సిడీ, గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాదే అన్నారు. సంవత్సరానికి 4 లక్షలు.. 5 సంవత్సరాలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాను. 9 డీఎస్సీలు పెట్టాను. రాష్ట్రంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా పెట్టాడా..? అని ప్రశ్నించారు. టీడీపీ 12 డీఎస్సీలు పెట్టావో చెప్పమని సవాల్ విసిరుతున్నాను. జాబ్ క్యాలెండర్ ఇస్తాను.. గ్రూపు 1 సర్వీసులను అమ్ముకున్నాడు జగన్.. పేద పిల్లలు ఉన్నత విద్యనభ్యసించేలా ప్రోత్సహించామని తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడిద్దామన్నారు. ఇక్కడ ఇద్దరూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులున్నారు.. వారిని గెలిపించే బాధ్యత మీదే. రూ.200 పింఛన్ ను 1000 చేశాం.. దానిని మళ్లీ 2000 పెంచాను" అని తెలిపారు.

కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీ తో నీలం మధు

- మెదక్ సీటును సోనియా గాంధీ కి బహుమతిగా ఇస్తాం

- నీలం మధు ముదిరాజ్

టీ మీడియా, మార్చి 29, మెదక్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షితో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఇందిరాగాంధీ లాంటి మహోన్నత నేత ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని తనకు కేటాయించడం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి రుణపడి ఉంటానని తెలిపారు.

తనకు టికెట్ రావడంలో సహకరించిన దీపా దాస్ మున్షి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో మెదక్ పార్లమెంట్ టికెట్టు కేటాయించిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారికి మెదక్ సీటును గెలిచి కానుకగా అందిస్తాం అని స్పష్టం చేశారు. అందరి సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల నేతలను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు పోయి మెదక్ సీటును గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

లక్ష్మిదేవమ్మ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించిన సింగిరెడ్డి దంపతులు

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య దగ్గర సుదీర్ఘ కాలం కంపౌండర్ గా సేవలందించిన రాములు సతీమణి లక్ష్మిదేవమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వాసంతి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్ గౌడ్, లక్ష్మినారాయణ, బండారు.కృష్ణ, నందిమల్ల. అశోక్, డ్యానియల్ ఉన్నారు.

మైనార్టీ సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ

- చేసిన ఎండి అప్రోజ్ ఎంఐఎం

మండల ప్రెసిడెంట్

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు నిరసనమని సేవ చేయడం ద్వారా అని ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అప్రోజ్ ఎంఐఎం పెబ్బేర్ మండల ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాతపల్లి గ్రామ నాయకులు ఎం.నాగేష్ నాయుడు చంద్రశేఖర్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.డి గౌస్, పెబ్బేరు ఎం ఐ ఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అరిఫ్, జాయింట్ సెక్రటరీ అమెర్, సమీర్, ఇర్ఫాన్,ముజాఫర్, మసూమ్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

టీ మీడియా, మార్చి 29, రేవల్లి : ఎమ్మెల్యే అభయ హస్తం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. రేవల్లి మండలం, చెన్నారం గ్రామానికి చెందిన గంగణమోని చంద్రమ్మ భర్త చంద్రయ్య (75) ఆరోగ్యం బాగాలేక చనిపోయారు. ఇట్టి విషయాన్ని ఉమ్మడి మండలాల బ్లాక్ అధ్యక్షులు ఎం. పర్వతాలు ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్యశీలా రెడ్డి కి తెలియజేశారు. వారు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వారు మానవతా దృక్పథంతో స్పందించి శుక్రవారం మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చెలివిల్ల భాస్కర్ రెడ్డి, కిల్లే బీరయ్య, బందెల రవీందర్ రెడ్డి, బండెల శ్రీనివాస్ రెడ్డి, సినివిల్లా సాయిరాం రెడ్డి, గుణగంటి వెంకటస్వామి, శ్రీనివాసులు, పవన్ కుమార్, జెట్టి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి భేటీ

టీ మీడియా, మార్చి 29, మెదక్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకుడు మదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి తో మదన్ రెడ్డి సమావేశం అయిన సమయంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తో పాటు నర్సాపూర్ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

క్రిస్టియన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి పట్టణంలోని చర్చి సంఘం నాయకుల ఆహ్వానం మేరకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు అందరూ ఈ పండుగను శాంతియుతంగా, ప్రేమతో అందరు జరుపుకోవాలని సుఖసంతోషాలతో ఉండాలని మాట్లాడటం జరిగింది. అనంతరం చర్చి సంఘం నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, రాగి వేణు, జనార్దన్, భాస్కర్, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవ

టీ మీడియా, మార్చి 29, మహానంది: మహానంది క్షేత్రంలో శుక్రవారం సాయంత్రం స్వామి, అమ్మవార్లకు పల్లకీ సేవను ఆలయ వేదపండితులు భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

రామగుండంలో తుగ్లక్ పాలన సాగుతుంది

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

టీ మీడియా, మార్చి 29, గోదావరిఖని: రామగుండం నియోజకవర్గంలో తుగ్లక్ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. శు క్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అనాలోచిత నిర్ణయాలతో రామగుండంలో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో తన నిర్ణయాలే అమలు కావాలని ఇలాంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని చిరు వ్యాపారుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని తెలిపారు. ఏ నిర్ణయాలు తీసుకుంటున్నారు ఆయనకే అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి చిరు వ్యాపారులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని రాత్రికి రాత్రి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లు పెట్టి కూల్చడం ఏమిటని ప్రశ్నించారు ఎలాంటి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీ ప్రతినిధులను చిరు వ్యాపారులను పిలిచి ఏం చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారు, వారికి జీవనోపాధికి దారి చూపించే విధంగా వివరించి చెప్పాల్సి ఉండేదని అన్నారు. రామగుండంలో అభివృద్ధిపై ప్రణాళిక రూపకల్పన వివరించాలని డిమాండ్ చేశారు. రామగుండం అభివృద్ధి జరగాలి కానీ, చిరు వ్యాపారుల జీవనం ప్రస్తుతం రోడ్లపై పడిందన్నారు. గతంలో టిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచినందుకే ఈ కక్ష సాధింపు చర్యలు ఎమ్మెల్యే చేపడుతున్నట్లు ఆయన ఆరోపించారు. చిరు వ్యాపారుల బతుకులను చిదివేయాలని చూస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఏప్రిల్ ఒకటో తారీకున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి అదేవిధంగా రూ 500 బోనస్ రైతులకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ భవన్ లో శనివారం ఉదయం 9 గంటల నుంచి ఆదివారం సాయంత్రం ఏడు గంటల వరకు సుమారుగా 36 గంటల రైతు నిరసన దీక్షకు జిల్లా కేంద్రంలోని సకలజనులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పి.టి స్వామి మురళీధర్ రావు, గోపు అయిలయ్య యాదవ్, రామ్మూర్తి, రవి,మొగిలి,బొడ్డు రవీందర్, దేవరాజ్,జయరాజ్, తిరుపతి, శ్రీకాంత్, గంగరాజు, స్వప్న, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నా కోసం ఒక మంత్రి పదవి రిజర్వ్ చేసి పెట్టారట

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ : ఇవాళ సోషల్ మీడియా ఫ్రీగా ఉంది కాబట్టి ఇష్టమొచ్చినట్లు పుకార్లు సృష్టిస్తున్నారు.. వాళ్లు పార్టీ మారుతున్నారు.. వీళ్లు పార్టీ మారుతున్నారు అని రూమర్స్ వ్యాప్తి చేస్తున్నారు అని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మా జిల్లాలో నా కోసం ఒక మంత్రి పదవికి రిజర్వ్ చేసి పెట్టారట. నా కుమారుడు కార్తీక్ రెడ్డి చెప్పిన మాదిరిగా చివరి శ్వాస వరకు కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో సబిత పాల్గొని ప్రసంగించారు. తోటి ఎమ్మెల్యేలు చేవెళ్ల చెల్లెమ్మ అన్నప్పుడల్లా నా మనసు పులకరించిపోతోంది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. గత 20 ఏండ్ల నుంచి మిమ్మల్ని చూస్తున్నాను. ప్రతిపక్షంలో ఉండి ఎలా పోరాటం చేయాలో మీకు అందరికీ తెలుసు. ప్రజల కోసం పని చేయాలి. ఈ ఎన్నికల్లో మన పార్లమెంట్ ఏరియాలో ఏమన్న ఇబ్బంది ఉంటే చెప్పండి.. పరుగెత్తుకువస్తాం. కేసులకు భయపడేది లేదు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న తట్టు తాకింది.. దాంతో వెనక్కి వెళ్లాల్సిన అసవరం లేదు. గట్టిగా పని చేసి కాసానిని గెలిపించి, కేసీఆర్ రుణం తీర్చుకుందాం. విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి ఎవరో మనకు తెలియకపోయినా కేసీఆర్ పంపించారు.. మనం గెలిపించాం. అంతో ఇంతో కాసాని మనతో మమేకమై పని చేస్తూ వస్తున్నారు. ఈ రోజు బడుగుల గొంతుక పార్లమెంట్‌లో వినిపించాలంటే ఆయనను గెలిపించాలి. కార్యకర్తల శక్తి ఏంటో ఇప్పుడు చూపించాలి. కేసీఆర్ అంటే ఏంటి..? కేసీఆర్ సైన్యం ఏంటో చూపించాలి. మాకు వచ్చిన మెజార్టీ కంటే కాసానికి డబుల్ మెజార్టీ రావాలి. ఇవాళ పార్టీ మారుతున్న వారంతా మానవత్వం లేని వారు అని సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : ఆత్మకూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న యంగల్ ప్రదీప్ కుమార్ కుటుంబానికి భరోసా ఇచ్చిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రెండు సంవత్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ప్రదీప్ కుమార్ కు రెండు కిడ్నీలు చెడిపోవడం జరిగింది. అంతేగాక వీరికి ముగ్గురు సంతానం వారిలో తన చిన్న కుమార్తెకు హార్ట్ సర్జరీ చేపించి మూడు సంవత్సరాలు కావస్తుండగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబం అదే సమయంలో మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లాకి తమ సమస్యను తెలియజేయడంతో రహమతుల్లా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే సహృదయంతో స్పందించి ప్రదీప్ కుమార్ భవాని దంపతులకు అండగా నిలుస్తానని తెలియజేశారు. అంతేకాక డిగ్రీ అర్హత గల భవానికి అంగన్వాడి జాబ్ ను ఇప్పిస్తున్నట్లు తెలియజేశారు.

భక్తులతో కిటకిటలాడిన చర్చి

టీ మీడియా, మార్చి 29, మెదక్ :మున్సిపాలిటీ, మార్చి 29 : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలోశు క్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా వేలాది మంది భక్తులుప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్థనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు.శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. శిలువకు తనకు తానే లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ దినమున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈ రోజు ప్రత్యేకత. చర్చి ప్రేసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు.ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మెదక్ డయాసిస్ పరిధిలోని పలు జిల్లాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది.

డా.వరిగుంతం కృష్ణకి, ఆవుల రాజిరెడ్డి కి ఘన సన్మానం

టీ మీడియా, మార్చి 29, నర్సాపూర్ : నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో గౌరవ డాక్టరేట్ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టరేట్ అందుకున్న హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి వరిగుంతం కృష్ణకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చక్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్ శ్రీదేవి వారి కుమారుడు బిఆర్ఎస్ యువజన నాయకుడు పి.శ్రీకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా హనుమాన్ టేకిడి యందు రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి చీర్ల.కృష్ణా సాగర్, మెంబర్ గొనూర్ యాదగిరి ఆధ్వర్యములో ఏర్పాటు చేయబడింది.ఇట్టి రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రాంభించారు. అనంతరం కేక్ కట్ చేసి శ్రీకర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెల

తిరుమల వేంకటేశ్వరుడిని దర్శించుకున్న ప్రముఖులు

టీ మీడియా, మార్చి 29,తిరుమల : తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎపి హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, తిరుపతి జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, తిరుపతి మాజీ ఎంపి గురుమూర్తి, తెలంగాణ ఎమ్మెల్యే వినోద్ కుమార్, తెలంగాణ బిసి కమిషనర్ చైర్మన్ కృష్ణమోహన్ రావు వెళ్లి తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు. వీరితోపాటు ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు హీరో రాజేంద్ర ప్రసాద్, తిరుపతి ఎస్పీ కలఫ్టకాంత్ పటేల్, తిరుపతి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ ఉన్నారు. దర్శనానంతరం వీరిని ఆలయ అర్చకులు రంగనాయకుల మండపంలో ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఉర్సు కు హాజరైన మక్తల్ శాసనసభ్యులు

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : ఆత్మకూరు మండలంలోని గోపాన్ పేట గ్రామంలో జరిగిన బండలయ్య స్వామి షరీఫ్ ఉరుసుకు శుక్రవారం నాడు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరయ్యారు. గోపాన్ పేట ప్రజలు ఊరేగింపుగా బాణాసంచా కాలుస్తూ మేళతాళాలతో ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. షరీఫ్ బాబా దర్గా లోకి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ప్రజలు ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని బాబా దర్గాలో ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామస్తులు శాసనసభ్యులకు దర్గా వద్ద ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్లుగీత రాష్ట్ర నాయకులు కేశం నాగరాజు గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఎండి రహమతుల్లా, రాయచూర్ పరమేష్, నల్గొండ శీను, మొగిలి గంగాధర్ గౌడ్, రామ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎస్.టి.డి శ్రీను, అజ్మతుల్లా, షంషేర్, సాయి రాఘవ, రఘు గౌడ్, గోపాన్ పేట గ్రామస్తులు భక్తులు మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం..

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్: ఇండ్ల మధ్య ఉన్న స్క్రాప్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి పక్కనే ఉన్న ఇళ్లకు వ్యాపించాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో మున్సిపాలిటీ పరిధిలోని రహదారిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్ షాబాద్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రియాంక గ్యాస్ గోడౌన్ పక్కన ఉన్న ఓ భారీ స్క్రాప్ గోడౌన్‌లో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ పక్కనే ఉన్న ఇండ్లకు వ్యాపించడంతో ఇండ్ల నుంచి పరుగులు తీశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇండ్లు ఖాళీ చేస్తున్నారు ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.

బీహార్‌లో ఆర్జేడీకు 26, కాంగ్రెస్‌కు 9 సీట్లు

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్ : బీహార్‌లో ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ మధ్య లోక్‌సభ ఎన్నికల పోటీకి సంబంధించి సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది. మొత్తం 40 సీట్లకుగాను పూర్ణియా, హాజీపూర్‌తో సహా 26 స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించింది. కిషన్‌గంజ్, పాట్నా సాహిబ్ సహా తొమ్మిది స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయించింది. వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నాయి. అయితే ఆర్జేడీ ఏకపక్షంగా సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కతిహార్, పూర్ణియా సీట్లు తమకు కావాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తున్నది. కాగా, మంగళవారం పర్నాలో కాంగ్రెస్ నాయకుడు ముకుల్ వాస్నిక్ నివాసంలో జరిగిన 'ఇండియా' బ్లాక్ మీటింగ్‌కు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ హాజరయ్యారు. బీహార్‌లో సీట్ల షేరింగ్ ఫార్ములాపై చర్చించారు. సీట్ల భరారుపై భాగస్వామ్య పార్టీల మధ్య మౌఖికంగా ఒప్పందం కుదిరిందని తేజస్వి యాదవ్ తెలిపారు. అన్ని పార్టీలకు గౌరవప్రదమైన సీట్లు లభిస్తాయని అన్నారు.

పన్ను ఉగ్రవాదాన్ని ఆపండి: జైరాం రమేశ్

టీ మీడియా, మార్చి 29,ఢిల్లీ: రూ.1823 కోట్లు చెల్లించాలని ఆదాయ పన్ను విభాగం నుంచి నోటీసు రావడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు తమ పార్టీని ఆర్థికంగా కుంగదీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఐటీ శాఖను ఉపయోగించుకుని కాంగ్రెస్ సహా భావసారూప్యత కలిగిన విపక్ష పార్టీలను కాషాయ పార్టీ లక్ష్యంగా చేసుకుంటోందని.. ఈ పన్ను ఉగ్రవాదాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐటీ శాఖ నుంచి వచ్చిన తాజా నోటీసులపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్, పార్టీ కోశాధికారి అజయ్ మాకెన్‌లు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 'పన్ను చట్టాలను భాజపా తీవ్రంగా ఉల్లంఘిస్తోంది. అందుకు ఆ కాషాయ పార్టీ నుంచి రూ.4600 కోట్లు వసూలు చేయాలి. అసంబద్ధ కారణాలతో పాత రిటర్నులను తిరిగి తెరిచి కాంగ్రెస్ పార్టీపై ఐటీ శాఖ దుష్ప్రచారానికి పాల్పడుతోంది' అని అజయ్ మాకెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు విపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐటీశాఖను భాజపా పావుగా వాడుకుంటోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తుందన్నారు.'ఎలక్టోరల్ బాండ్ల స్కాంను ఉపయోగించి భాజపా రూ.8200 కోట్లు వసూలు చేసింది. పన్ను ఉగ్రవాదంలో ఆ పార్టీ నిమగ్నమైంది. కాంగ్రెస్‌ను ఆర్థికంగా కుంగదీసేందుకు ప్రయత్నం జరుగుతోంది. కానీ, మేం భయపడే ప్రసక్తే లేదు' అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచారాన్ని కొనసాగిస్తుందని, పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

పదేండ్లు పదవులు అనుభవించి.. కేకే, కడియం పార్టీ నుంచి జారుకున్నారు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ : కే కేశవరావు, కడియం శ్రీహరి గత పదేండ్లు పార్టీలో అనేక పదవులు అనుభవించి ఇవాళ పార్టీ నుంచి జారుకున్నారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటానని చెప్పి ఇవాళ కాసాని జ్ఞానేశ్వర్ ముందుకు వచ్చారు. అవకాశం ఇస్తే చేవెళ్లలో నేను నిలబడుతానని చెప్పారు. దీంతో కేసీఆర్ ఆయనకు అవకాశం కల్పించారు. కాసాని ధీరోదాత్తమైన నాయకుడు. బలహీన వర్గాల ముద్దుబిడ్డ, బడుగుల ఆశాజ్యోతి అని చాలా మంది అనేక ప్రసంగాలు ఇచ్చారు. అలా బీసీ జాతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. ఒక్క రంగారెడ్డి జిల్లాకే కాదు.. రాష్ట్రం మొత్తానికి ఆయన సుపరిచితుడు. ముదిరాజ్‌లకు ఎంతో సేవ చేశారు అని కేటీఆర్ తెలిపారు. కష్టకాలంలో మన కోసం వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. మన కష్టంలో ఉంటే పెద్ద పెద్ద నాయకులు కే కేశవరావు, కడియం శ్రీహరి పార్టీ నుంచి జారుకుంటున్నారు. ఈ సమయంలో ధీరోదాత్తంగా నిలబడి నేనున్నా అంటూ ముందుకు వచ్చిన నాయకుడిని కడుపులో పెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. చేవెళ్లలో నిలబడ్డది కేసీఆర్.. అనుకొని కొట్లాడుదాం. ఆయన కోసం ఓటేస్తాం అనే కమిట్‌మెంట్‌తో పని చేద్దాం. పదేండ్లు పదవులు అనుభవించిన తర్వాత.. పోయేవాళ్లు రెండు రాళ్లు వేసి పోతారు. అది వారి విజ్ఞతకే వదిలేద్దాం.. కాలమే సమాధానం చెప్తుందని కేటీఆర్ అన్నారు.

కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ : కేసీఆర్ చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇంకా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పేరును మార్చడమే కేసీఆర్ చేసిన మొదటి తప్పు అని అన్నారు. దేవుడి పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. కేసీఆర్ చేసిన పాపాల వల్ల కరువు వచ్చిందన్నారు. అలాగే యాదగిరి గుట్టలో భారీ స్కామ్ జరిగిందని మంత్రి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత విచారణ చేస్తామని తెలిపారు. అంతేగాక యాదాద్రి పేరును మళ్లీ యాదగిరి గుట్టగా మారుస్తామని చెప్పారు. గేట్లు తెరవకముందే కాంగ్రెస్‌లోకి తోసుకుని వస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణ కోసం తప్ప ఎప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదన్నారు. టికెట్ల విషయంలో తాను కలుగజేసుకోనని, పార్టీ టికెట్ ఇచ్చిన వాళ్ల కోసమే పనిచేస్తానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

పదేళ్లు పార్టీని వాడుకున్నారు.. ఇప్పుడొదిలేశారు

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ : చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ రేపు వచ్చి ఇదే రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా పార్టీలోకి రానివ్వం. వాళ్లకుండా తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన చేవెళ్ల పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని స్పందించారు.పోయే నాయకులు వెళ్లేటప్పుడు కొన్ని రాళ్లు వేసి వెళ్తారు వాళ్ళు చేస్తున్న విమర్శలపైన వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాను కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని అన్నారు. ఈరోజు నాయకులు పార్టీని వదిలేసినా పార్టీ శ్రేణుల కోసం నేను స్వయంగా పనిచేస్తా అన్నారు. ఇన్ని రోజులు పార్టీ కోసం, నాయకుల కోసం పనిచేసిన కార్యకర్తల కోసం నేను స్వయంగా వస్తా.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటా అని హామీ ఇచ్చిన కేటీఆర్ అన్నారు. రంజిత్ రెడ్డి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరారన్నారు.2014లో విశ్వేశ్వర్ రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఎంపీగా చేసినం 2019లో రంజిత్ రెడ్డి మాధురి పార్టీని వదిలి కాంగ్రెస్లో చేరితే చేవెళ్ల ప్రజల చైతన్యంతో ఓడిపోయినారని తెలిపారు. కేసీఆర్ కుమార్తె అరెస్ట్ అయిన రోజు నవ్వుకుంటూ కాంగ్రెస్లోకి పోయిన రంజిత్ రెడ్డి పట్నం మహేందర్ రెడ్డిల పైన మన పార్టీ కార్యకర్తలు పగ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే మహేందర్రెడ్డి, రంజిత్ రెడ్డిలు మళ్ళీ వచ్చి కేసీఆర్ కాళ్లు పట్టుకున్న పార్టీలోకి రానీయమన్నారు. మల్కాజిగిరిలో పోటీ చేయాలని సీఎం కే విసిరిన సవాలు రేవంత్ రెడ్డి స్పందించలేదన్నారు. ఆయన సొంత సిట్టింగ్ ఎంపి స్థానంలోనే పోటీకి వెనకంజ వేసిన రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సీట్లను గెలిపిస్తామని అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి లీకువీరుడుగా మారిండు

ఎన్నికల హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకే ఈ డ్రామాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేవారు. రైతులకు రుణమాఫీ, 4000 పించన్లు, 2500 మహిళలకు, అందరికీ ఉచిత కరెంటు ఇలాంటి అన్ని హామీలు తుంగలో తొక్కిన్రు అంటూ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు పోయినవి, ఆరు గారడీలు మిగిలినవి.. రాష్ట్రంలో ఏవర్గం ఈ రోజు కాంగ్రెస్ పాలనలో సంతోషంగా ఉన్నారో చెప్పాలి? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇయ్యాలని డిమాండ్ చేశారు. రేవంత్ 5 ఏండ్లు ప్రభుత్వంలో ఉండు.. నీ 420 హామీలు నేరవేర్చు%తా% నీకు నల్లగొండ, ఖమ్మం నాయకులే మానవబాంబులు అవుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ బీ-టీమ్ అన్నారు.ఎన్నికల తర్వాతా రేవంత్ రెడ్డి బీజేపీ బీ-టీమ్ గా మారిండని అన్నారు. రేవంత్ రెడ్డి.. రాహుల్ కోసం పనిచేస్తున్నారా%తా% లేదా మోడీ కోసమా చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్ల కన్నా ఎక్కువ వచ్చే పరిస్థితి లేదు%తా% బిజెపిని అపేందుకు బలమైన స్థానిక నేతలే అని గుర్తుంచుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే, అది బిజెపికి లాభం అవుతుందన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండేందుకు ముందుకు వచ్చిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన నాయకుడు జ్ఞానేశ్వర్ అని తెలిపారు.ఆయన కేవలం రంగారెడ్డి మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితుడు. రాష్ట్రంలో బలహీనవర్గాలకు ముఖ్యంగా ముదిరాజులకు అనేక సేవలు చేసిన నాయకుడు జ్ఞానేశ్వర్ అన్నారు. చేవెళ్లలో నిలబడ్డది కాసానికి జ్ఞానేశ్వర్ కాదు కేసీఆర్ అన్నట్టుగానే పార్టీ శ్రేణులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. తెలంగాణకు ఉన్న ఒకే ఒక్క గొంతుక కేసీఆర్ బలోపేతం చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో బిసిలకు అత్యధిక స్థానాలు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. 13 తేదిన జరిగే చెవెళ్ల పార్లమెంట్ మీటింగ్ కు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపు నిచ్చారు.

'పార్టీలో చెత్త అంతా పోయింది..

-గట్టివాళ్లే మిగిలారు': పాచారం శ్రీనివాస్ రెడ్డి..

టీ మీడియా, మార్చి 29,జహీరాబాద్: పార్లమెంట్ పరిధిలోని ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి పోచారం శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. 'పార్టీ నుంచి చెత్త అంతా పోయింది.. గట్టి వాళ్లే మిగిలారని' సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిని బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్తున్న వారిని ఉద్దేశించి అన్నట్లుగా తెలుస్తోంది. పదవులు, అధికారం, వ్యాపారాల కోసం వచ్చిన స్వార్థపరులే పార్టీ మారుతున్నారని ఆరోపించారు.మోసకారుల లిస్ట్ రాస్తే మొదటి పేరు బిబీ పాటిల్ దే అని విమర్శలు చేశారు. మొదటి నుంచి గులాబీ జెండా మోసిన కార్యకర్తలు, నాయకులు పార్టీలో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ 10సంవత్సరాలు అధికారంలో ఉన్నాయి. అయితే తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు 100 చెప్పొచ్చు. ఇదే క్రమంలో బీజేపీ అమలు చేసిన ఒక్క సంక్షేమ పథకం చెప్పండని సవాల్ విసిరారు.

పూర్వ సింగరేణి బొగ్గు గని కార్మికుల సమ్మేళనం

టీ మీడియా, మార్చి 29, గోదావరిఖని: పూర్వ విద్యార్తుల అపూర్వ సమ్మేళనం అంటూ ఒక బ్యాచ్ కు చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థులు కలుసుకోవడం, మనం వినడం..పత్రికల్లో చూడడం సహజం.కానీ దాదాపు 30-40 సంవత్సరాలపాటు ఉద్యోగం చేసి,రిటైరయి, ఎక్కడెక్కడో భార్యా పిల్లలు, మనవలు,మనవరాళ్ళతో ఉన్న వాళ్ళు కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకోవాలనుకోవడం.. కలుసుకోవడం.. అపూర్వమనే చెప్పుకోవాలి. ఆ అపూర్వాన్నే అనుభూతించారు. గోదావరిఖనికి చెందిన పూర్వ సింగరేణి బొగ్గు గని కార్మికులు.సింగరేణి ఆర్జీ-1 11ఇంక్లైన్,11ఏ ఇంక్లైన్, 7,7ఎల్ఈపీ ఇంక్లైన్ లో మైనింగ్ స్టాఫ్ లో పనిచేసి రిటైరైన సింగరేణి ఉద్యోగులు శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కలుసుకున్నారు. తామెక్కడుంటున్నామో.. ఏం చేస్తున్నామో..కుటుంబ సభ్యుల వివరాలను షేర్ చేసుకున్నారు. వయసనేది శరీరానికి ఒక నెంబర్ మాత్రమే గానీ, మనసుకు, ఉత్సాహానికి కాదన్నారు. ఆటపాటలతో ఆనందంగా, ఉత్సాహంగా గడిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి హుస్సేన్, మోహన్ రెడ్డి, టి.రాజన్న, నర్సింగ రావు, ఎరుకల రాజయ్య, కే.సత్యనారాయణ, నాగేశ్వర్ రావు,రాజ్ గోపాల్ రెడ్డి,జనార్దన్, సత్తయ్య,మల్లేష్,రాజయ్య తదితరులు పాల్గొనగా సింగరేణి విశ్రాంత ఉద్యోగి మేజిక్ హరి ప్రదర్శించిన ఇంద్రజాలం ఆకట్టుకొంది.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మేజిక్ రాజా, పారుపెల్లి రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

టీ మీడియా, మార్చి 29,పెద్దపల్లి బ్యూరో : తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందె భాస్కరాచారి పార్టీ జెండా ఎగురవేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ%తా% 42సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికీ బడుగు, బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు.పేదవాడు అర్దాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు, అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం, తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇంచార్జి అందె భాస్కరాచారి, పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి కోల కిషన్ రావు, టౌన్ అధ్యక్షులు కొప్పుల మురళి, పెద్దపెల్లి మండల అధ్యక్షులు కలవేన రాజేశం, కమాన్ పూర్ మండల అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ, రామగిరి మండల అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, నాయకులు విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పనైపోయింది.. ఆ పార్టీ గురించి మాట్లాడటం వృథా

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టీ మీడియా, మార్చి 29,హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆసక్తికర పోరు నడుస్తోంది. అయితే బీఆర్ఎస్ నుంచి కేకే, కడియం, దానం లాంటివాళ్లు పార్టీ వీడటంతో అలాంటివాళ్లకు ప్రజలే గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ రియాక్ట్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇదే అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ "ఇదేం పార్టీకి కొత్తకాదు.. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు పట్టుమని 10 మంది కూడా పార్టీలో లేరు, పాతవాళ్లు పోయినా కొత్తరక్తంతో నింపుతాం" అని అన్నారు.అయితే ఇదే విషయమై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పనైపోయిందని, వారి గురించి మాట్లాడటం వృథా అని రియాక్ట్ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్థకం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు అని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 13-14 స్థానాలు వస్తాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు.

యాదాద్రి కాదు.. ఇక నుంచి యాదగిరిగుట్ట

-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి పేరు మార్చనున్నట్లు ప్రకటించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. శుక్రవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉందని.. ఎన్నికల తర్వాత యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ జీవో జారీ చేస్తామని స్పష్టం చేశారు మంత్రి. కేసీఆర్ ప్రభుత్వం రాక ముందే యాదగిరిగుట్టగానే ఉందని.. కేసీఆర్ సీఎం అయిన తర్వాత యాదాద్రిగా పేరు మార్చారని.. పేరు మార్చటంతోపాటు యాదాద్రి అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడ్డారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ.. యాదగిరిగుట్టను యాదాద్రిగా మార్చారని.. ఇప్పుడు పాతపేరు యాదగిరిగుట్టను తిరిగి తీసుకొస్తామని వెల్లడించారాయన. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే.. పేరు మార్పుతో జీవో విడుదల చేయటం జరుగుతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

పాఠశాలకు పెయింటింగ్ తో కలరాభిషేకం

- ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్

టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో : ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది. ఉపాధ్యాయుడు మొత్తం సమాజానికి బాధ్యత వహిస్తాడు. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుడిపై ఉంది. అందుకే ఈ వృత్తి మనసా, వాచా, కర్మణా పవిత్రమైందని పలువురు విశ్వసిస్తారు. జీతం వచ్చిందా ఇంటికి వెళ్ళామా అనుకునే ఉపాధ్యాయులు ఉన్న ఈ రోజుల్లో తను పనిచేసే పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరుకునే వ్యక్తి ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం లోని పాలమాకుల జిల్లా పరిషత్ హై స్కూల్ ఒకప్పుడు జిల్లాలోనే ఎంతో పేరుగాంచిన పాఠశాల. అలాంటి పాఠశాల గోడలు సున్నం వెలిసిపోయి కళాహీనంగా తయారయ్యాయింది. గ్రిల్స్ ఇనుప కడ్డీలు తుప్పు పట్టి అంద వికారంగా తయారయ్యాయి. పాఠశాల పరిసరాలు కాంపౌండ్ వాల్ లేనందు వల్ల పరిశుభ్రత లోపించి చూడడానికి కంటికి కంపుగా ఉండేది. ఇలాంటి సమయంలో ప్రధానోపాధ్యాయులు అతీఖ్ అహ్మద్ 2023 సెప్టెంబర్ నెలలో పాఠశాలకు రావడం జరిగింది. రాగానే పాఠశాల అభివృద్ధికై, తాను చేయవలసిన కార్యక్రమాల లిస్టులో పెయింటింగ్ వేయించడమే తన మొట్టమొదటి కర్తవ్యం అని భావించి కార్యాచరణకు పూనుకున్నారు. పాఠశాలకు పూర్వ వైభవం తేవడాన